తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
8 ఏప్రిల్ 2026
పేజీలు - 8
Follow :



## సిసిపిఎల్ సీజన్ - 4 క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల, ఏప్రిల్ 07( జనం సాక్షి):** మంగళవారం చిట్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సి.సి.పి.ఎల్ సీజన్--4 క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ బట్టు కరుణాకర్ తో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని శారీరకంగా, మానసికంగా దృఢంగా మారాలని సూచించారు. క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, సి సి పి ఎల్ 4 అధ్యక్షుడు రాజు, లవన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# డైట్ మెనూ కచ్చితంగా అమలు చేయాలి

- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ

మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 17(జనం సాక్షి): మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లాలోని తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికల)ప్రీ మెట్రిక్ , పోస్ట్ మెట్రిక్ అప్పర్ ప్రైమర్ హాస్పిటల్, హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు,.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో తరగతి గదులు, డార్మెంటరీ, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు.

వార్త మెయిన్ 7లో

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించాలి

- ఈ - ఆఫీస్ వినియోగాన్ని పెంచి, పరిపాలనలో పారదర్శకత సాధించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) : జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

వార్త మెయిన్ 3లో





## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బ్రాంచి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొల్లూరి రాజేష్ (15) మంగళవారం తాళ్ల గురిజాల శివారులోని కుంటలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళాడు. ఈత రాకపోవడంతో నీట మునిగి మృతి చెందాడు.

వార్త మెయిన్ 7లో

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రాస్తారోకో



వార్త మెయిన్ 7లో

## వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**టేకుమట్ల ఏప్రిల్ 06 జనంసాక్షి** వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 2025–2026 విద్యా సంవత్సరం వార్షిక దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు దాస్యపు సురేష్ బాబు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్.పి. హెచ్.ఎస్ వెంకట్రావుపల్లి ఇన్చార్జి హెచ్ఎం ఉప్పల రవీందర్ ఉపాధ్యాయ బృందం , ఎంపీపీస్ జోడుపల్లి హెచ్ఎం గంధం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ చంద్రకళ మొగిలి గార్లు, ఆపీసీసీ చైర్ పర్సన్ శ్ మంజుల రవి , నేరెళ్ళ ఓం నారాయణ గౌడ్ , అన్నవేనా కుమార్, ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు వార్షిక దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారుస్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమానికి ముగ్ధుడైన గ్రామ సర్పంచ్ శ్ చంద్రకళ మొగిలి ప్రత్యేకంగా ఐదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు మరియు పెన్నులు ప్రధానం చేశారు.

## నూతన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ ఆర్



**శాయంపేట, ఏప్రిల్ 7 ( జనం సాక్షి)**శాయంపేట మండలంలోని మాందారి పేట గ్రామంలో బడుగు అశోక్ కి చెందిన నూతన రేషన్ షాపును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు నిత్యావసర సరుకులను సమయానికి, పారదర్శకంగా అందిస్తుందని తెలిపారు.గ్రామ స్థాయిలో రేషన్ దుకాణాల ఏర్పాటు ద్వారా ప్రజలకు సులభంగా సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కొత్త రేషన్ షాప్ ద్వారా మాందారి పేట గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు కూడా రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ నారాయణ ,శాయంపేట మండలం ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి బుజ్జన్న, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, కొమ్ముల భాస్కర్, నిమ్మలపైడి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

### 15 లీటర్ల గుడుంబా స్వాధీనం



**చిట్యాల, ఏప్రిల్ 07( జనం సాక్షి):**మండల కేంద్రంలోని పసిగడ్డ తండాలో గుడుంబా తయారు చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ పోచంపల్లి సతీష్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. పసిగడ్డ తండాలో గుడుంబా తయారు చేస్తూ, పట్టుబడిన లావుడ్య సమ్మయ్య అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గుడుంబా తయారీకి వినియోగిస్తున్న సామగ్రిని సంఘటనా స్థలంలోనే పోలీసులు ధ్వంసం చేశారు.నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గతంలో గుడుంబా కేసుల్లో పట్టుబడిన వారు కూడా తమ పద్ధతి మార్చుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడుంబా తయారీ, విక్రయాల వల్ల ఎన్నో కుటుంబాలు చితికి పోతున్నాయి. గతంలో కేసులు ఉన్న వ్యక్తులు మారకపోతే, ఇకపై వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి వారిని గుర్తించి బైండోవర్ చేస్తాం అని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, రంజిత్, రాజు, హోమ్ గార్డ్ రాజయ్య పాల్గొన్నారు.

# రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదాం

### మెగా రక్తదాన శిబిరం ప్రారంభం - నిర్వహణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



**జనగామ ప్రతినిధి , ఏప్రిల్ 7(జనంసాక్షి):** రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుదామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల -- జీజీహెచ్ ఆధ్వర్యంలో, మెడికోస్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సహకారంతో మంగళవారం జిల్లా కేంద్రంలోని చంపక్ హిల్స్ పరిధిలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్లో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరై, ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మా ట్లాడుతూ.. రక్తదానం అత్యంత మహత్తరమైన సేవ అని పేర్కొన్నారు. సమాజంలో అవసరమైన వారికి సమయానికి రక్తం అందించడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చుని తెలిపారు. రక్తదానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని, యువత ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో వైద్య విద్యార్థులు, సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి, మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు. వైద్యులు ఈ రక్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, దాతలకు అవసరమైన సూచనలు చేశారు. అదే విధంగా వైద్య కళాశాలలోని ల్యాబ్ ను సందర్శించి, పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ఓ మల్లికార్జున రావు, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, జీఎంసీ ప్రిన్సిపల్ డా. నాగమణి, ఆర్ఎంఓ డా. కోటాచలం, వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ చదువులు వద్దు ప్రభుత్వ చదువులు ముద్దు

### తాడిచర్ల జూనియర్ కళాశాలకు కొత్త శోభ
### 15 లక్షలతో అభివృద్ధి పనులు
### ఏఎమ్మార్ ఆధ్వర్యంలో బస్సు సౌకర్యం




**మల్హర్, ఏప్రిల్ 07(జనంసాక్షి)**మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తాడిచర్ల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలతో జిల్లాలోనే అగ్రగామిగా నిలుస్తోంది. తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గత రెండేళ్లుగా ప్రిన్సిపాల్ విజయదేవి చొరవతో పెద్ద ఎత్తున విద్యార్థుల చేరికతో పాటు విద్య ప్రమాణాల్లో ప్రత్యేకతను చాటుకుంటున్న కళాశాలకు ఇటీవల ఇంటర్ బోర్డు నుంచి అమ్మ ఆదర్శ కళాశాల కమిటీ ద్వారా రూపాయలు 15 లక్షల నిధులు మంజూరయ్యాయి. భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో కళాశాల లోని అన్ని బ్లాక్ లకు రంగులు వేయించారు. అలానే వాటర్ ప్లాంట్ ఇంకా వాష్ రూమ్స్ మరమ్మతులు చేయించి ఆకర్షణీయమైన ప్రధాన ద్వారం ఏర్పాటు చేశారు.కళాశాల ఆవరణలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో కళాశాల సర్వాంగ సుందరంగా మారింది.కళాశాల ఇప్పుడు నూతన శోభను సంతరించుకొని వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు సిద్ధంగా ఉంది.విద్యార్థులకు డిజిటల్ తరగతులు,మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన బోధన,వచ్చే విద్య సంవత్సరం నుండి డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు వీలుగా ప్రత్యేక డిజిటల్ ఫ్యాన్లను ఏర్పాటు చేశారు.కోర్సుల వివరాలు ప్రస్తుతం ఈ కళాశాలలో విద్యార్థుల కోసం నాలుగు గ్రూపులుఎంపీసీ , బైపీసీ ,సిఇసి, హెచ్ఇసి తెలుగు, ఇంగ్లీష్ మీడియం గ్రూపులతో నడుస్తుంది.ఇవే కాకుండా ఈ సంవత్సరం నుంచి ఇంకా కొత్త గ్రూపులు వచ్చే అవకాశం ఉంది. ఫలితాల్లో టాప్ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో రెండవ స్థానం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది.ఫలితాల్లో మేటిగా నిలుస్తుండటంతో స్థానిక విద్యార్థులతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు ఈ కళాశాలలో చేరాలని, ప్రైవేట్ చదువు వద్దు ప్రభుత్వచదువు ముద్దు అనిఅన్నారు. ప్రభుత్వం విద్యా రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ నాణ్యమైన విద్యాను విద్యార్థులకు అందిస్తుంది అని తెలిపారు.

# ప్రపంచమంత హర్షించతగ్గ వృత్తి నర్సింగ్ వృత్తి

### నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి




**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్07,(జనంసాక్షి)** ప్రపంచమంత హర్షించతగ్గ వృత్తి నర్సింగ్ వృత్తని నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోగుల పట్ల అత్యుత్తమమైన సేవలను అందించే వృత్తి నర్సింగ్ వృత్తన్నారు. అలాంటి వృత్తిలోకి నిర్మల్ జిల్లా కలాశాల నుండి దాదాపు 120 మంది అతి తొందరలో అడుగు పెట్టబోతున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల అవగాహన ఎంతవసరమో యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు ఆకార్షితులైతున్నారన్నారు. అందుకే మాదాక ద్రవ్యాలపై, వాటి వల్ల జరిగే నష్టాలపై ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజేందర్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ పవన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల మరియు కౌన్సిలర్ ఎ్రా రాజు, కొండాజీ రాఘవేంద్ర చారి లు పాల్గొన్నారు.

# పిల్లల భద్రత మన బాధ్యత



గోపాల్ నగర్ సర్పంచ్ పేర బోయిన కళ్యాణి పరశురాములు

**బచ్చన్నపేట ఏప్రిల్ 7 ( జనం సాక్షి):** అంగన్వాడి పాఠశాలలో చిన్నపిల్లలకు చదువు ఆరోగ్యపరంగా వారి భద్రత మన బాధ్యత అని మండలంలోని గోపాల్ నగర్ గ్రామా సర్పంచ్ పేర బోయిన కళ్యాణి పరుశురాములు అన్నారు. మంగళవారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రల ను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు పంపిణి చేస్తున్న గుడ్లు, పాలు మరియు బాలామృతాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు ప్రభుత్వం సర్పంచ్‌లకు అప్పగించిందని గోపాల్ నగర్ సర్పంచ్ చైర్మన్‌గా రెండు అంగన్వాడీ ల లో కలిపి 22 మందితో ప్రత్యేక కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు . ఈ కమిటీలో అంగన్‌వాడీ టీచర్ , వివో, పాఠశాల సైన్స్ టీచర్, రిటైర్డ్ ఉద్యోగి, వార్డు మెంబర్,ఆరుగురు చిన్నారుల తల్లులు సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ గర్భిణులు, తల్లులు, బాలింతలకు ప్రతీనెలా బియ్యం, పప్పు, బాలామృతం పంపిణీని ప్రతినెల పర్యవేక్షిస్తారని ఆరోగ్యలక్ష్మి ద్వారా లబ్ధిదారులకు అందు తున్న భోజనాన్ని పరిశీలించి, చిన్నారుల తల్లులతో మాట్లా డారు. ఎలాంటి సమస్య ఉన్న తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చింతల కర్ణాకర్, వార్డు మెంబర్లు గంగరబోయిన ఐలయ్య, వద్ది క్రాంతి, మహాలక్ష్మి సుభాష్, మాజీ వార్డ్ మెంబర్లు బొమ్మె నర్సింలు, అంగన్వాడి టీచర్లు పస్తం లక్ష్మి, పర్వతం భాగ్య ,ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌పివి వ్యాక్సిన్ అవగాహన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్




**శాయంపేట, ఏప్రిల్ 7 (జనం సాక్షి)**శాయంపేట మండలంలోని మా ందరపేట గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ హెచ్ పి వి వ్యాక్సి నేషన్ అవగాహన పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాలు నిండిన మహిళా విద్యార్థులు అందరూ తప్పనిసరిగా వేసుకోవాలని అన్నారు. ప్రైవేటుగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకుంటే రెండు డోసులకు 20వేల రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వేస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగిం చుకోవాలని తెలిపారు. హెచ్ పి వి వ్యాక్సిన్ వలన గర్భసంచి క్యాన్స ర్ ను నివారించవచ్చని తెలిపారు. హెచ్ పి వి వాక్సిన్ గురించి అధికారులు, సర్పంచులు ,నాయకులు గ్రామాలలో అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, శాయం పేట సిఐ రంజిత్ రావు, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎస్సై పరమేశ్వర్, కాంగ్రెస్ మండల నాయకులు, అల్లు అర్జున్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## అధైర్య పడద్దు అండగా నేనున్నా

### సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

**మల్హర్,ఏప్రిల్ 07(జనంసాక్షి)**మండల పరది లోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన పట్టి సమ్మయ్య అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందాడు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ మృతుని కుటుంబానికి యాభై కిలోల సన్నాబియ్యం అందజేశారు.మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పుతూ అధైర్యపడద్దు అండగా నేనున్నా అని వారికి భరోసా కల్పించారు. మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ లక్ష్మి రాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మానవసేవే మాధవసేవ

### సామాజిక కార్యకర్త పోతుల రాములు



**బచ్చన్నపేట ఏప్రిల్ 7 ( జనం సాక్షి):** పేదవారికి సేవ చేస్తే భగవ ంతునికి సేవ చేసినట్లేనని మానవసేవే మాధవసేవ అని బచ్చన్న పేట మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన పేద ప్రజల ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు అన్నారు. మంగళవారం పోచన్నపేట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం గంధాల అనసూర్య మృతిచెందగా వారి కొడుకులు సిద్ధులు, రమేష్ లను, కుటుంబ సభ్యులను పరామర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి, తక్షణ సాయంగా 5000 రూపా యలు అందించారు. ఆ కుటుంబానికి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుం బాలకు ఎల్లప్పుడూ ఆదుకుంటానని సహాయం అందిస్తానని ఈ జీవితం ప్రజాసేవకే అంకితం అని తెలియజేశారు. ప్రజాసేవ చేయ డానికి ఎప్పుడు ముందుంటానని అన్నారు. అడగకుండానే ఇంటికి వచ్చి సహాయం అందించిన పోతుల రాములు యాదవ్ కు రుణపడి ఉంటామని మృతురాలి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయ న వెంట నీల పాపయ్య, జనార్ధన్, బూడిగా రామచంద్రం, మట్టి సిద్దయ్య, రేణికుంట ఎండి షకిల్ పాషా, తదితరులు పాల్గొన్నారు

## పిల్లల శారీరక, మానసిక వికాసం గ్రామ భవిష్యత్తుకు పునాది




**నల్లబెల్లి, ఏప్రిల్ 07 (జనంసాక్షి):** పిల్లల శారీరక, మానసిక వికాసం గ్రామ భవి ష్యత్తుకు పునాదు లని సర్పంచ్ ఓరు గంటి మాధురి పేర్కొన్నారు. మంగ ళవారం మండల ంలోని రంగాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ మాధురి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్ర నిర్వహణ, హాజరు రిజిస్టర్, పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పిల్లల అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదని , ప్రభుత్వం పిల్లలకు ఏర్పాటుచేసిన సదుపాయాలను సక్రమంగా అందేలా చూడాలన్నారు.అంగన్వాడి కేంద్రాలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రాజు, అంగన్వాడి టీచర్లు అస్మత్, పర్వీన పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓ



**కుబీర్, ఏప్రిల్ 07, (జనంసాక్షి):** కుబీర్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ సందర్శించారు. పరీక్షలు జరుగు తున్న తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన చిత్తంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడా లని ఇన్విజిలేటర్లను ఆదేశించారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధిం చాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆందోళన వద్దు అండగా ఉంటాం

### మున్సిపల్ ఛైర్పర్సన్ దావ స్వాతి రమేష్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 7, (జనం సాక్షి)**ఆందోళన వద్దు అండగా ఉంటామని బెల్లంపల్లి మున్సి పల్ ఛైర్పర్సన్ దావ స్వాతి రమేష్ బాధిత కుంటుంబానికి భరోసా ఇచ్చారు. మంగళ వారం ఆమె బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి బెల్లంపల్లి పట్టణం 23వ వార్డులో అగ్ని ప్రమాదానికి గురైన గౌడుగుల విజయలక్ష్మి ఇంటిని సందర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన వద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ తో ఫోన్లో మాట్లాడి ప్రమాద పరిస్థితిని వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి త్వరగా పంచనామా పూర్తి చేసి ప్రభుత్వం నుంచి అందేటు వంటి ఎటువంటి సహాయం అయినా బాధిత కుటుంబానికి త్వరగా అందేలా చూడాలని ఆదేశించారు. బాధిత కుటుం బానికి అండగా ఉంటామని తెలిపారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ జంగం కల్పన, కౌన్సిలర్ శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు కంకటి శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## హల్దాలో ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ



**కుబీర్, ఏప్రిల్ 07, (జనంసాక్షి):** కుబీర్ మండల పరిధిలోని హల్దా గ్రామంలో మంగళవారం 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ విజేష్ గ్రామస్థులకు జనరల్ చెకప్ నిర్వహించి, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని అవగాహన కల్పించారు .కార్యక్రమ ంలో పాల్గొన్న నోడల్ ఆఫీసర్ సుగుణ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రగతి ప్రణాళిక ద్వారా వైద్య సేవలను ప్రజల చెంతకే తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత దేవేందర్, స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలపై ఖైరిగూడలో సమావేశం




**రెబ్బెన, ఏప్రిల్ 7(జనంసాక్షి)** :బెల్లం పల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్ కాస్ట్‌లో మంగళవారం తెలంగాణ బొ గ్గు గని కార్మిక సంఘం కైరిగూడ ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల సమా వేశం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం ఎప్పటికప్పుడు పోరాటం చేస్తుందని తెలిపారు. గతంలో కార్మికులకు అనేక హక్కులు సాధించామని, ప్రస్తుతం సింగరేణి కార్మికుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. గుర్తింపు పొందిన సంఘం మేనేజ్మెంట్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. సమావేశంలో కేంద్ర వైస్ ప్రెసిడెంట్ ధరావత్ మంగిలాల్, సంయుక్త కార్యదర్శి ఓరం కిరణ్, మల్రాజ్ శ్రీనివాస రావు, మారిన వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**సంగెం, ఏప్రిల్ 07(జనం సాక్షి)**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇళ్లను సందర్శించిన కలెక్టర్, పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణం ఎంతవరకు పూర్తయింది, లబ్ధిదారులకు ఇప్పటివరకు ఎంత మేర నిధులు అందాయి అనే వివరాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దేశిత గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎటువంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందజేయడానికి కృషి చేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 20 నుండి 26 వరకు సామూహిక గృహప్రవేశాలను నిర్వహించనున్నందున, లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల నోడల్ అధికారి మరియు జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# సిపిఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శ్రీధర్, వెంకటేశ్వర్లు ఎన్నిక



**మంగపేట ఏప్రిల్ 07(జనంసాక్షి)**మండల కేంద్రంలోని మండల వనరుల విద్య శిక్షణ కార్యాలయం వద్ద సిపిఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నారపు రవిక్రాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సనప శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆగబోయిన వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మండల ఉపాధ్యక్షుడు కాటూరి ప్రవీణ్, పులసం వనిత, కోశాధికారి ప్రవీణ్, సంయుక్త కార్యదర్శి జ్యోనేశ్వరరావు, పత్రిక సంపాదకులు సతీష్ లను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రవిక్రాంత్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు సామాజిక భద్రత కరువైందని తక్షణమే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న డిఎ పిఆర్సి, ఏరియర్స్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంకిడి రవి, సమ్మయ్య, మాలోత్ రాజు, కొమరం శ్రీనివాస్, సురేందర్, శాంతి, ఉమా, రాజేందర్, ప్రశాంత్, కావ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నవి 20 సిలిండర్లు ... వచ్చింది 40 మంది

**దస్తురాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి):** మండల కేంద్రంలో మంగళవారం ఒక విచిత్ర సంఘటన జరిగింది. వివరాల్లోకి వెలితే మండల కేంద్రానికి ప్రతి మంగళవారం, శుక్రవారం గ్యాస్ రవాణా జరుగుతుంది. ఈ మధ్య కాలంలో వంట గ్యాస్ అందుబాటులో లేక శుక్రవారం మండలానికి రావాల్సిన వంట గ్యాస్ రానందు వల్ల ఇబ్బందికి గురి అయ్యామని తెలిపిన ప్రజలు. ఈరోజు రెండు వాహనాలు మండల కేంద్రానికి ఒకే సారి వచ్చిన గ్రామస్తులకు సరిపడా వంట గ్యాస్ దొరకక ప్రజలు ఇబ్బంది పడ్డారని వారు తెలిపారు. కొందరికి ఓటీపీ లు రాక ఇబ్బంది పడ్డామని తెలిపారు. వంట గ్యాస్ కి సంబంధించిన బుకింగ్ లు కూడా పాత పద్దతిలో కాక పోవడం, బుకింగ్ చేయడం తెలియని వారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది అని ప్రజలు వాపోతున్నారు.



# పీఆర్సి ప్రకటించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

## టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి

**మహబూబాబాద్, ఏప్రిల్ 07(జనం సాక్షి):**ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సి ప్రకటించాలి , మార్చి 2024 నుంచి పదవి విరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల యొక్క పదవి విరమణ బకాయిలు వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అధికారం లోకి రాగానే పీఆర్సి ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం తెలంగాణ మొదటి పీఆర్సి గడువు ముగిసి 33 నెలలు గడిచిన పీఆర్సి నివేదిక తెప్పించకోకుండా కాలయాపన చేస్తుండడం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయడమే అన్నారు. వెంటనే పీఆర్సి నివేదిక తెప్పించకుని 30 శాతానికి తగ్గకుండా ఫిట్మెంట్ తో జులై 2023 నుండి అమలు పరచాలని అన్నారు. 30- 40 సంవత్సరాలు సేవ చేసి పదవి విరమణ చెందిన తర్వాత పదవి విరమణ బకాయిలు రాక అనేక మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మానసిక ఆందోళన చెందుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత రెండు సంవత్సరాలుగా రిటైర్ అయిన ఉపాధ్యాయు లకు, ఉద్యోగులకు రూ.10వేల కోట్ల అప్పు తెచ్చి అయినా, లేదంటే ప్రత్యేక బడ్జెట్ విడుదల చేసి పదవి విరమణ బకాయిలు చెల్లించాలని అన్నారు.




అలాగే పెండింగ్ లో ఉన్న 5 విడతల కరువు బత్యాన్ని విడుదల చేయాలని అన్నారు. పెండింగ్ బిల్లులను ఏక కాలంలో చేల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా హెల్త్ కార్డుల జీవో విడుదల చేయాలని అన్నారు. హెల్త్ కార్డుల ద్వారా అందించే చికిత్సకు ఎటువంటి పరిమితి ఉండకూడదని, అలాగే కేజీబీవీ, గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కూడా హెల్త్ కార్డులు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ఉ, గురుకుల పాధ్యాయులకు 010 వేతనాలను అమలు చేయాలని, కేజీబీవీ సిబ్బందికి టైం స్కేల్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శి జి వివేక్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు, సభ్యులు కె శంకర్, ఎస్ శ్రీనివాస్, రాములు, వెంకట్రాంనర్సయ్య, శ్రీనివాస్, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు పక్కాగా ఉండాలి.. మొక్కలను ప్రాణంలా కాపాడాలి: ఎంపీవో



**కుబీర్, ఏప్రిల్ 07, (జనం సాక్షి):** కుబీర్ మండలంలోని మొల గ్రామపం చాయతీని మండల పరిషత్ అధికారి ఆష్టం భీమేష్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భ ంగా ఆయన పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, రిజిస్టర్ల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలో పర్యటించి పారిశుధ్య పనులను, వైకుంఠధామం, నర్సరీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచ డం లో పంచాయతీ సిబ్బంది నిరంతరం శ్రమించాలని, పారిశుధ్యం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని సూచిం చారు. నర్సరీలోని మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, వేసవి దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించా రు. విధుల్లోఅజాగ్రత్త వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మల్లన్న గుట్ట హరిహరక్షేత్రంలో మోకాళ్ల నొప్పులకు ఉచిత వైద్య శిబిరం



**నిర్మల్ రురల్,ఏప్రిల్ 07,**మల్లన్న గుట్ట హరిహరక్షేత్రంలో మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి మంగళవారం ఉచిత వైద్య సేవలు అందించారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మరియు న్యూరోథెరపిస్ట్ డాక్టర్ ఉమేష్ గుప్తా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో బాధితులు పాల్గొని చికిత్స పొందారు. చికిత్స అనంతరం తమ నొప్పుల నుంచి ఉపశమనం కలిగిందని వారు తెలిపారు. ధర్మకర్తలు శ్రీ అలోల్ల మురళీధర్ రెడ్డి, వినోదమ్మలు మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య సేవలను అందరూ వినియోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నవయుగ గురుమూర్తి, వేణుగోపాల్ రెడ్డి, రాకేష్ గౌడ్, హన్మంతు తదితర భక్తులు పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ



**దస్తురాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి):**మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తా సమీపంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ సాయికుమార్. వాహన దారులు అందరు వాహన పత్రాలని కలిగి ఉండాలని మరియు సరైన నంబర్ ప్లేట్ కూడా ఉండాలని, వాహనంపై ఎటువంటి చలాన్లు ఉండకూడదని తెలిపారు. ద్విచక్ర వాహనం, ఆటో రిక్షా వాహనం, ట్రాక్టర్లు మరియు కార్లు మైనర్ డ్రైవింగ్ చేయడానికి అనుమతించబడదు, ఒక వేళ నిబంధనలను ఉల్లంగిస్తే వాహనాల యజమానులకు కఠినమైన శిక్ష తప్పదు అని తెలిపారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను ఎప్పుడు వెంట తీసుకుని వెళ్లాలని, తప్పకుండ ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలని కోరారు. తగిన పత్రాలు లేని వాహనానికి చలానా వేసినట్లు ఎస్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నూ




**నిర్మల్ రూరల్, ఏప్రిల్07,(జనంసాక్షి)** హెచ్పీవి వ్యాక్సిన్ తో భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రియ నర్సింగ్ హోమ్ ఆవరణంలో అల్లుఅర్జున్ ఫ్యాన్స్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో హెచ్పీవి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెచ్పీవి వ్యాక్సిన్ అనేది వైరస్ నుంచి రక్షణ కల్పించే టీకా అని పేర్కొన్నారు. ఇది ముఖ్యంగా అమ్మాయిలకు గర్భాశయ కంఠం క్యాన్సర్ నుంచి కాపాడుతుందని చెప్పారు. దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొంతం గణేష్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ సాగర్, జై సాయి , అక్షయ్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూరులో శ్రీ మల్లికార్జున స్వామి వారికి పుస్తెలు,మట్టెలు అందజేత



**భీమదేవరపల్లి:ఏప్రిల్ 07 (జనం సాక్షి)**మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మంగళవారం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ఠాపన నిర్మాణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు దేవాలయ నిర్మాణానికి విశేషంగా సహకారం అందిస్తున్నారు.ఈ క్రమంలో శ్రీమతి జక్కుల సరోజన మొగిలి గొల్ల కేతమ్మ దేవతకు పుస్తెలు, మట్టెలు సమర్పించారు. రెండవ దేవత బలిజ మేడాలమ్మకు శ్రీమతి గిరబోయిన స్వరూప--కుమారస్వామి దంపతులు పుస్తెలు,మట్టెలు అందజేశారు. అలాగే శ్రీకృష్ణుని విగ్రహానికి శ్రీమతి జక్కుల యాదమ్మ ప్రకాశం రూ.50,116ను విరాళంగా సమర్పించారు. మల్లికార్జున స్వామి వారి కిరీటాన్ని శ్రీమతి దొండ రాణి--మల్లయ్య అందించారు.ఈ సందర్భంగా యాదవ సంఘం కుల పెద్దలు మాట్లాడుతూ, దేవాలయ నిర్మాణంలో భాగంగా పుస్తెలు, మట్టెలు ఇతర విరాళాలు అందించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల సహకారంతో దేవాలయ నిర్మాణం వేగవంతంగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదోని రవీందర్, సమ్మక్క--సారమ్మ, చైర్మన్ జక్కుల ఐలయ్య,బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, విలేఖరి జక్కుల మల్లికార్జున్,కుల సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో యువకుడి మృతదేహం లభ్యం



**మంగపేట ఏప్రిల్ 7 (జనంసాక్షి)** ఈ నెల 4వ తేది నుంచి కనిపించకుండా పోయిన చిలుకూరి రాజ్ కుమార్ (22) మృతదేహం మంగళవారం ఉదయం మండల కేంద్రంలోని పొదుమూరు వద్ద గోదావరి నదిలో లభ్యమైంది. కాగా చిలుకూరి రాజ్ కుమార్ ఈ నెల 4వ తేదిన ఇల్లు విడిచి వచ్చి గత ఆదివారం రాత్రి తాను ఆత్మహత్య చేసుకుంటున్నాని తల్లిదండ్రులకు వాట్సప్ మెసేజ్ చేసిన సంగతి విధితమే. కాగా గోదావరి నదీ తీరంలోబ్యాగు, చెప్పులు, మొబైల్ కనిపించడంతో సోమవారం రాత్రి వరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టిన మృతదేహం లభ్యం కాలేదు. మంగళవారం ఉదయం రాజ్ కుమార్ మృతదేహం గోదావరిలో తేలుతుండడంతో మృతదేహాన్ని వెలికితీశారు. చదువు విషయంలో తల్లిదండ్రులు చిలుకూరి శ్రీను, స్వరూపలు తమ కొడుకైన రాజ్ కుమార్ ను మందలించడంతో మనస్తాపం చెందిన రాజ్ కుమార్ మండలంలోని బిక్షంపేట గ్రామంలో గల తన అమ్మమ్మ ఇంటికి వెళ్తున్నాని చెప్పి మంగపేటకు వచ్చాడని ఆదివారం రాత్రి తాను చనిపోతున్నాని మేసేజ్ చేసి గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. మృతుని తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# మహిళలకు ఆరోగ్యమే అతిపెద్ద సంపాదన




**-వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా**

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 07( జనం సాక్షి)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం:సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ హాజరయ్యారు .వరంగల్ జిల్లా (తూర్పు) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపు లో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "విద్యార్థినులైన మీరు దేశ భవిష్యత్తు. విద్యార్థినులు శారీరకంగా, మానసికముగా దృఢంగా ఉన్నప్పుడే అనుకున్నది సాధించుకోగలరు అని తెలిపారు. చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రాథమిక బాధ్యత. నేటి యువతలో, ముఖ్యంగా కళాశాల విద్యార్థినులలో రక్తహీనత సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఈ సమస్యలు వస్తున్నాయి అని సూచించారు. ఆకుకూరలు, పండ్లు, పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం అంటే కేవలం రోగాలు లేకపోవడం కాదు, మానసిక ప్రశాంతత కూడా అని తెలిపారు. ఒత్తిడిని అధిగమించడానికి యోగా, ధ్యానం చేయండి. అలాగే, మహిళలకు చట్టం కల్పించిన రక్షణలు, హక్కుల పట్ల అవగాహన ఉండాలి. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థ (ఖాళా) మీకు అండగా ఉంటుందని తెలిపారు. కళాశాలల్లో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించడం వల్ల విద్యార్థినులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు అందుతాయి. ఏదైనా చిన్నపాటి ఆరోగ్య సమస్య ఉన్నా ప్రారంభంలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టవచ్చు. ఈ శిబిరాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఆరోగ్యం విషయంలో వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు నేర్చుకున్న ఆరోగ్య సూత్రాలను మీ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను నెరవేర్చాలి. చదువు ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ఆరోగ్యమే మీరు సంపాదించుకోగలిగే అతిపెద్ద ఆస్తి" అని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.ఇఫ్తాకర్ అహ్మద్, డిప్యూటీ ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.శ్రీనివాస రావు, కళాశాల ప్రిన్సిపాల్ రాధిక, నేత్ర వైద్యులు డా.ఐశ్వర్య, ఇ.యన్.టి. డా.మౌనిక, డా.రమ్య, మెడికవర్ హాస్పిటల్ నుండి సీనియర్ గైనకాలజిస్ట్ అమతుల్ హఫ్సా, దంత వైద్యులు తబస్సుమ్ అఫ్రాన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాంజీగోండు వర్ధంతి సభను విజయవంతం చేద్దాం



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ఆం07,(జనంసాక్షి)**ఆంగ్లేయులను ఎదిరించి పోరాడిన గోండు వీరుడు రాంజీ గోండు వర్ధంతి సభను విజయవంతం చేయాలని రాంజీ గోండు సేవాసమితి నిర్వహణ కమిటీ చైర్మన్ నైతం భీమ్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కూరన్నపేట్ , ఎల్లపెల్లి రోడ్ లో గల వెయ్యి ఉరుల మర్రి వద్ద రాంజీ గోండు సేవాసమితి సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాంజీ గోండు గొప్ప గిరిజన అమరవీరుడుగా పేరు పొందారన్నారు. తన ధైర్య సాహసాలు, విదేశీ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఘటన ప్రజల మదిలో నిలిచిపోయాయని పేర్కొన్నారు.ఈనెల 9న ఎల్లపెల్లి రోడ్ లో గల వెయ్యి ఉరుల మర్రి వద్ద గోండు సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం రాంజీ గోండు వర్ధంతి సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు తొమ్మిది తెగల సంఘాల నాయకులు, మేధావులు, యువత ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగోరాం, లక్ష్మణ్, ఈశ్వర్, గణేష్, హనుమంతు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో పరారైన నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**రెబ్బెన, ఏప్రిల్ 7(జనంసాక్షి):**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన సర్కిల్ పరిధిలోని తిర్యాణి పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు ఐదు నెలల తర్వాత అరెస్ట్ చేశారు. రెబ్బెన సర్కిల్ కార్యాలయంలో మంగళవారంనిర్వహించిన ప్రెస్ మీట్‌లో పోలీసులు ఈ వివరాలను వెల్లడించారు.గత సంవత్సరం నవంబర్ 1, 2025న పాత కక్షల నేపథ్యంలో జరిగిన ఈ హత్య కేసులో నిందితుడిని విచారణ నిమిత్తం పోలీసులు రెబ్బెన పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అయితే బాత్రూం వెళ్లి వస్తానని చెప్పి నిందితుడు అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యాడు.ఆ తర్వాత నుంచి నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఐదు నెలల పాటు అన్వేషణ కొనసాగించారు. చివరకు నిందితుడి ఆచూకీ లభించడంతో మంగళవారం రోజు అతడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు ఛేదనలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

## సరిహద్దు గ్రామాల ప్రయాణ కష్టాలకు చెక్



**కుబీర్, ఏప్రిల్ 07, (జనంసాక్షి):** నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కుబీర్ మండలంలో కీలకమైన రహదారి నిర్మాణ పనులకు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ భూమిపూజ చేసి ప్రారంభించారు. మండలంలోని మొండి బసవన్న ప్రాంతం నుండి నిగ్వ మీదుగా మహారాష్ట్ర సరిహద్దు వరకు చేపట్టే ఈ రోడ్డు పనులకు కేంద్ర ప్రభుత్వ జ=ఖీ నుండి రూ. 20 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రహదారి సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే అంతర్రాష్ట్ర రవాణా మెరుగుపడటమే కాకుండా, సరిహద్దు గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

**దస్తురాబాద్, ఏప్రిల్ 07 (జనంసాక్షి)::**రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని దేవునిగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంగళవారం స్థానిక సర్పంచ్ ఎండేపల్లి గంగన్న ఘనంగా సన్మానం చేశారు. ఆయన మాట్లా డుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రతి విద్యార్థి భవిష్యత్తు చాలా అద్భుతంగా ఉంటుందని, చదువులో ఎప్పుడు ముందుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**కేసముద్రం ఏప్రిల్ 7 (జనం సాక్షి):**మండల కేంద్రంలో దారుణ హత్య కేసులో నిందితుడైన రౌడీ షీటర్ అంగోత్ హరీష్‌కు కోర్టు జీవిత ఖైదు విధిస్తూ కీలక తీర్పు వెలువరిం చింది.వివరాల్లోకి వెళితే 2020 సంవత్సరం ఆగస్టు 23వ తేదీ అర్ధరాత్రి సమయంలో గిర్నీతండాకు చెందిన అంగోత్ హరీష్ (30) అనే వ్యక్తి రౌడీగా ఎదగాలనే ఉద్దేశంతో అనంతపురం జిల్లాకు చెందిన బిచ్చగాడు వెంకన్న (40)ను లక్ష్యంగా ఎంచుకున్నాడు.సదరు వ్యక్తిపై పారా తో దాడి చేసి అత్యంత కిరాతాకంగా హత్య చేసి పరారయ్యాడు.గతంలో ఈ ఘటనపై ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.రూరల్ సీఐలు వెంకటరత్నం,రవికుమార్ ఆధారాలు సేకరించి నిందితుడిని అరెస్ట్ చేసి చార్జ్‌షీట్‌ను డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టులో దాఖలు చేశారు.ఈ కేసు విచారణలో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు డీఎస్పీ తిరుపతి రావు పర్యవేక్షణలో కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్సైలు క్రాంతి కిరణ్,నరేష్ కేసును ప్రత్యేకంగా పరిగణించి ప్రతి సాక్షిని విచారణకు ముందు సమగ్రంగా బ్రీఫ్ చేశారు.కోర్టు సీడీఓ అశోక్ రెడ్డి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి సాక్ష్యాలను సమర్పి ంచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య బలమైన వాదనలు వినిపించారు.కోర్టు సమగ్ర సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు అంగోత్ హరీష్‌ను దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.30 వేల జరిమానా విధించింది.నిందితుడైన అంగోత్ హరీష్‌పై అక్రమ వసూళ్లు, హత్యాయత్నం,గాయపరిచిన కేసులు,దొంగతనం, మహిళలను వేధించిన కేసులు 18 నమోదయ్యాయి.ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కిరణ్ లను పలువురు అభినందించారు.

# వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**టేకుమట్ల ఏప్రిల్ 07 జనంసాక్షి** వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 99 రోజుల్లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు వరల్డ్ హెల్త్ డే సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గురించి ఏ ఎన్ ఎం లను గ్రామాలలో ఉన్న సమస్యలను వారు అందిస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా ఎన్ సి డి స్క్రీనింగ్ ఎలా జరుగుతుందో, గర్భిణీ స్త్రీల నమోదు ప్రక్రియ ఎలా అవుతున్నాయి, గర్భిణీ స్త్రీలకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారు అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారి జరిగే ఔట్ పేషెంట్స్ కు అందిస్తున్నటువంటి సేవల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పర్యవేక్షించారు , రోగులకు ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్నటువంటి సేవలను పర్యవేక్షించడం జరిగినది, అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో సమస్యలు ఏమన్నా ఉన్నాయని అడిగి కనుక్కోవడం జరిగినది . వైద్య సిబ్బంది యొక్క సమస్యలను అడిగి కనుక్కోవడం జరిగినది. అదేవిధంగా ఆశ కార్యకర్తలకు గ్రామాలలో ప్రజలకు నిత్యం తగు సేవలు అందించాలని సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కె. హారిక టేకుమట్ల తాహసిల్దార్ స్వరూపరాణి ఎంపీడీవో అనిత , వెలిశాల గ్రామం సర్పంచ్ బొడ్డు తిరుపతి జిల్లా ఇమ్మునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి , హెచ్ వి పి విజయ ల్యాబ్ టెక్నీషియన్ బుచ్చిబాబు ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి ,స్టాఫ్ నర్స్ చిత్ర ,కాంచన ,డిఇఓ రమేష్ , ఎన్ఎంఎంఎస్ , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమానికి ' కూడా ' ఛైర్మన్‌కు ఆహ్వానం



వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 07 (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా వరంగల్ ఓ-సిటీలో ప్లాస్టిక్ నిర్మూలన 4వ విడత కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ ఓ-సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కుడా కార్యాలయంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ప్లాస్టిక్ రహిత ఓ-సిటీ లక్ష్యంగా తాము చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఛైర్మన్ , పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షణీయమని, ఇటువంటి కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు కుడా అధికారులు పాల్గొన్నారు.

# అన్ని అర్హతలున్న గూడూరును నియోజకవర్గం చేసే వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం




**గూడూరు,ఏప్రిల్07(జనంసాక్షి):**అన్ని అర్హతలు కలిగిన గూడూరును నియోజకవర్గం చేసేంతవరకు నిద్రపోమని డిఎస్ఎఫ్ఐ మండల ఇంచార్జి బానోత్ దేవేందర్ నాయక్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో బానోత్ దేవేందర్ ఆధ్వర్యంలో నూతన నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ గూడూరు మండలంలో అత్యధికంగా ఆదివాసి,గిరిజనులు, గిరిజనేతర ప్రజలు ఉన్నారని, స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగబద్ధంగా గూడూరు ప్రాంతాన్ని షెడ్యూల్ ఏరియాగా గుర్తించారని చెప్పారు.ఆనాటినుండి నేటి వరకు గిరిజన చట్టాలను ప్రభుత్వ అధికారికంగా అమలు చేస్తున్నారని చెప్పారు.గూడూరు మండల విస్తీర్ణం 41 గ్రామపంచాయతీలలో సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారన్నారని,అందులో 70శాతం వరకు ఆదివాసి, గిరిజనులు ఉన్నారని,మరో 30 శాతం మంది గిరిజనేతర ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు.మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రానికి 30 కిలోమీటర్లు,నర్సంపేట నియోజకవర్గం కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో గూడూరు మండల కేంద్రం ఉందన్నారు.గతంలో 1909 నుండి గూడూరు పాత తాలూకా కేంద్రం,అదే మాదిరిగా గూడూరు సమితిగా కూడా ఉండేదని ,గూడూరును కేంద్ర బిందువుగా చేసుకొని అప్పటి ప్రభుత్వ యంత్రాంగం ప్రజాపాలనను సాగించేవారని తెలిపారు.గూడూరులో అపారమైన ఖనిజ వనరులు,అడవులు ఉన్నాయని వివరించారు. గూడూరు మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం,ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయము,అటవీ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం,సామాజిక ఆరోగ్య కేంద్రం,పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి,ఆర్ డబ్ల్యు ఎస్ డివిజనల్ ఇంజనీరింగ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో డీలిమిటేషన్ లో భాగంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ప్రారంభించినట్లు వివరించారు.దీనికి అనుకూలంగా గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రత్యక్ష డిమాండ్తో ప్రజా,విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సుమన్, శ్రీకాంత్,అంజన్న, వాసు, బాలాజీ ,వెంకటేష్, వీరన్న,చరణ్,మోహన్, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# వెజిటేబుల్ మినీ కిట్ల పంపిణీ తో రైతులకు అదనపు ఆదాయం. హెచ్ ఈ ఓ జీవన్ రెడ్డి



**(జనం సాక్షి ). ఏప్రిల్. 07.04.26 గోవిందరావుపేట** మండలంలోని. చల్వాయి గ్రామం రైతు వేదికలో రైతులకు వెజిటబుల్ మినీ కిట్ల పంపిణీ,కూరగాయ విత్తనాలతో కూరగాయలు పండించడం వల్ల రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని జిల్లా హెచ్ఈఓ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చల్వాయి రైతు వేదిక లో స్థానిక వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో. రైతులకు వెజిటబుల్ మినీకిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను ఉద్దేశించి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల మినీ కిట్ల (వెజిటబుల్ మినీ కిట్స్) పంపిణీ కార్యక్రమం తరచుగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా, రైతులకు అధిక ఆదాయం. అందించే పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడానికి, ఉచితంగా కూరగాయల విత్తనాలు. మిశ్రమ విత్తనాల కిట్లను ఉద్యాన మిషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానానికి మండలం లోని చల్వాయి గ్రామం రైతు వేదిక నుండి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.అనంతరం స్థానిక మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో. రైతులకు ఉచిత కూరగాయల మినీ కిట్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. పంట మార్పిడిని ప్రోత్సహించడానికి మరియు రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఈ కిట్లను అందజేస్తారు, ఇందులో హైబ్రిడ్ కూరగాయల విత్తనాలు ఉంటాయి. ఈ కార్యక్రమం ద్వారా డ్రిప్ ఇరిగేషన్ వినియోగం, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తారు. ఈ కిట్లలో వివిధ రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయి, ఇవి రైతులకు స్వల్పకాలంలో మంచి ఆదాయాన్ని. వారి ఇంటి అవసరాలకు. అవసరమైన కూరగాయలను అందిస్తాయి ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలని వారు కోరారు. కూరగాయల సాగును ప్రోత్సహించి రైతులకు అదనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం.వెజిటబుల్ మిని కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలరైతులకు రూ.500 విలువ గల ఐదు రకాల కూరగాయల.విత్తనాలతో కూడిన కిట్లు ఉచితంగా అందించబడతాయని.ఆయన చెప్పారు. ఒక్క మినీ కిట్లో టమోటా, మిర్చి, బెండ,గోరుచిక్కుడు, పాలకూర విత్తనాలు ఉండి, ఇవి సుమారు 20 గుంటల భూమికి సరిపడే విధంగా ఉంటాయని.వివరించారు. తక్కువ పెట్టుబడితో, తక్కువ విస్తీర్ణంలోనే మంచి ఆదాయం పొందే అవకాశం రైతులకు ఉంటుం దని.పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 625 ఎకరాల్లో కూరగాయల సాగు లక్ష్యంగా 1250 మిని కిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆసక్తిగల రైతులు తమ భూమి పట్టాదారు పాసుబుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సమీప ఉద్యాన కార్యాలయాల్లో దరఖాస్తుచేసుకుని విత్తనాలను పొందవచ్చని తెలిపారు. వివరాలకు.ములుగు ఉద్యాన అధికారి (సెల్: పేరు వేముల జీవన్ రెడ్డి, హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ములుగు జిల్లాఫోన్ ఫోన్ నెంబర్ లు:o9199899878 04బీ9199899878 04,o9199989987804బీ సంపదనుంచవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సాయికుమార్, దాదా సింగ్, గోపాల్ రెడ్డి, ఉట్ల పృథ్వి రాజ్ రైతులు,మేడిపల్లి రమేష్ బిక్షం రెడ్డి సంతోష్ రమేష్ సంతోష్ బి అశోక్ అంకం రాజేశ్వరరావు గూడూరు శ్రీనివాసరావు పూలపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల ఆక్రమణ ఖాళీ చేయించిన అధికారులు



**పాలకుర్తి, ఏప్రిల్ 07(జనంసాక్షి)** గత ప్రభుత్వ హయాంలో మండలంలోని సిరిసన్నగూడెంలోనిర్మించిన 20 ఇండ్లు లబ్దిదారులకు అందించడంలో అధికారులు జాప్యం చేయడంలో స్థానికులు ఆ ఇండ్లను ఆక్రమించారు. గ్రామంలో నిర్మించిన డబుల్బెడ్ రూం ఇండ్లలోకి గత పదిహేను రోజుల క్రితం వెళ్లారు. ప్రభుత్వం ఇండ్ల కెటాయింపులు జరుపకముందే ప్రజలు ఇండ్లలోకి వెళ్లడంతో గందరగోళం నెలకొంది. మంగళవారం డబుల్ బెడ్ రూం ఇండ్ల అక్రమణ విషయం తెలుసుకున్న స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డీ.ఎస్. వెంకన్న, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యలు ఇండ్ల వద్దకు వెళ్లి ఆక్రమించిన గ్రామస్తులతో మాట్లాడారు. లబ్దిదారుల ఎంపిక జరుపకముందే ఇండ్లలోకి వెళ్లడం సరికాదని వెంటనే ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించారు. తమకు ఇండ్లు లేవని, ఇండ్లు కెటాయించేంత వరకు ఇళ్ల నుంచి బయటికి వెళ్లే ప్రసక్తి లేదని మొండిగా వాదించారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి లబ్దిదారుల ఎంపిక చేస్తామని ఆర్డీవో వెంకన్న హామీ ఇవ్వడంతో స్థానికులు ఇండ్ల నుంచి బయటికి రావడంతో అధికారులు ఆ ఇండ్లకు తాళాలు వేశారు. వారి వెంట సీఐ జానకిరాంరెడ్డి, తహసీల్దార్ సరస్వతీ, ఎస్సై పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్నలను కొనుగోలు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్**

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 07, ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో ఈరోజు సిపిఎం బృందం సందర్శిం చింది సిపిఎం నాయకులు మార్కెట్ కు తెచ్చిన మొక్కజొన్న రైతుల సమస్యలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కార్య దర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఆరుగాల్లు కష్టపడిన రైతులు మార్కెట్కు మొక్కజొన్న ధాన్యాన్ని తెస్తే ఫంగస్ పేరుతో సన్నాళ్ల పేరుతో మార్కెడ్ ఇన్చార్జి ధాన్యాన్ని కొనుగోలు చేయ డం లేదని అన్నారు. గ్రామాల నుండి ఇక్కడదాకా వస్తే అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నార ని స్థానిక ఎమ్మెల్యే గత పది రోజుల కిందటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు మార్కెట్ ఇన్చార్జి కొనుగోలులో జాప్యం చేస్తున్నారని అన్నారు. అక్కడ కొన్ని మొక్కజొన్న రాశులను పరిశీలిస్తే అవి బాగానే ఉన్నా ఫంగస్ ఉన్నాయని చెప్తున్నారని ఇది సరైన చర్య కాదని అన్నారు. చైర్మన్ మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని సందర్శించి అవి ఎలా ఉన్నా కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. రైతును రాజును చేస్తామని చెప్పుకుంటున్న మనం రైతులు



ఇబ్బందులుపడుతుంటే చూడడం సరికాదని అన్నారు స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి మార్కెట్ బాధ్యులతో మాట్లాడి మొక్కజొన్నలను కొనే విధంగా చూడాలని కోరారు కలెక్టర్ పై అధి కారులు స్పందించి మార్కెడ్ బాధ్యులపై అధికా రులపై చర్యలు తీసుకోవాలని కోరారు తక్షణమే ఏ షరతులు లేకుండా మార్కెట్కు వచ్చిన మొత్తం ధాన్యాన్నికొనుగోలుచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రేపు ఉదయం 10 గంటలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపా రు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమి టీ సభ్యులు కత్తుల రాజు తోడెంగల ఐలయ్య, రైతుసంఘం నాయకులు రైతులు మంద మొగిలి, నీరటి సంపత్, దాసరి కోరయ్య, కాసు నాగరాజు, సంపత్, మార్కెట్లో ఉన్న రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీనాయకుల పరామర్శ

**చిట్యాల, ఏప్రిల్ 07( జనం సాక్షి):** మండల కేంద్రం లోని రామ్ నగర్ కాలనీకి చెందిన చిలివేరి తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుట్ల తిరుపతి. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. వార్డు సభ్యులు శనిగరపు మొగిలి.సరిగోమ్ముల సది. గుర్రపు అశోక్.మోలుగురి కుమార్. తదితరులు పాల్గొన్నారు.



## మహదేవపూర్ తహశీల్దార్‌గా సత్యనారాయణ స్వామి

**మహదేవపూర్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** మహదేవపూర్ తహశీల్దార్ గా సత్యనారాయణ స్వామి. మంగళవారం రోజు తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ కు కార్యలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఇంతకు ముందు పనిచేసిన తహశీల్దార్ రామారావు భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈకార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ .ఆర్ఐ జగన్ మోహన్ రెడ్డి. సివియర్ ఆస్టేంట్ జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సారంగాపూర్,ఏప్రిల్ 7(జనం సాక్షి) :** సోమవారం రాత్రి సమయంలో కౌట్ల(బి ) గ్రామము నుండి మహారాష్ట్ర శివుని వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటో కి రాంసింగ్ తండా శివారులో ఎదురుగా బైక్ పైన వస్తున్న ముగ్గురు వ్యక్తులు వచ్చి అటోనో డీ కొనడంతో ఆటో నడుపుతున్న వ్యక్తి బైక్ ని తప్పించే క్రమంలో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న మహారాష్ట శివుని గ్రామానికి కి చెందిన అస్తపోలు సాయన్న (85) అక్కడిక్కడే మృతి చెందగా ఇద్దరు వ్యక్తులు తిరుపతి ( 40).లక్ష్మి (43) కి స్వల్ప గాయాలు అయ్యాయి. ట్రిపుల్ రైడింగ్ వచ్చి ప్రమాదానికి కారణమైన బైక్ నడిపిన వ్యక్తి తడపు సంజీవ్, బజార్ హత్నూర్, అతనికి కూడా తలకి గాయం అయింది. కౌట్ల(బి ) లో బంధువు చనిపోగా అంత్యక్రియలకు హాజరై అయ్యి తిరిగి వెళ్ళు క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# మాజీ జెడ్పీటీసీకి పరామర్శ

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండల మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ప్రజల మనిషి, నిరంతరం ప్రజలను. అంటిపెట్టుకొని ప్రజా సంక్షేమంలో తన వంతు పాత్ర పోషించి, ప్రజానాయకుడుగా వెలుగొందిన తుమ్మల హరిబాబుకుహార్ట్ ఎటాక్ వచ్చి స్టంట్ లు వేసి హైదరాబాద్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సందర్భంగా. ములుగు జిల్లా బీఆర్ఎస్ పా ర్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. తుమ్మల హరిబాబును. పరామర్శించి నేనున్నాననే ధైర్యాన్ని కలిపించారు. తుమ్మల హరిబాబు త్వరగా కోలుకొని గతంలో లాగానే ప్రజాక్షేత్రంలో నిరంతరం ప్రజల అభ్యున్నతి కొరకు కృషి చేయాలని లక్ష్మణ్ బాబు ఆకాంక్షించారు.



## అర్హులందరికి హెచ్‌పివి వాక్సిన్ ఇప్పించాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ...**



**చెన్నారావుపేట, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** 14 సంవత్సరాలు నిండిన ప్రతి అమ్మాయికి హెచ్ పి వి వాక్సిన్ తప్పకుండా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. హెచ్ పి వి హ్యూమన్ పాపిల్లోమా వైరస్ అనేది 200 రకాల కంటే ఎక్కువ వైరస్ ల సమూహాలు ఈ వైరస్ దిర్ఘకాలం కొనసాగడం వల్ల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వస్తుందన్నారు.దీని నివారణకు హెచ్ పి వి వాక్సిన్ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ఏప్రిల్ 2011 నుండి ఏప్రిల్ 2012 మధ్య పుట్టిన వారు 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క అమ్మాయికి తప్పకుండ ఈ టీకా వేయించుకోవాలని సూచించారు.



# ఆరోగ్యం కోసం అలవాట్లు మార్చుకోవాలి

**తాండూర్,ఏప్రిల్ 07( జనం సాక్షి) :** ఆరోగ్యమే మహాభాగ్యం అనేది మన పెద్దలు అందించిన అమూల్యమైన సూక్తి ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా ప్రతిరోజు యోగా, పోషకాహారం, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేసుకోవడం ద్వారా ఈ మహాభాగ్యాన్ని కాపాడుకోవచ్చని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఝాన్సీ అన్నారు. మంగళవారం రోజున ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సి హెచ్ ఓ జయమేరి, సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ..ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, ప్రోటీన్‌లతో కూడిన ఆహారం తీసుకోవాలని జంక్ ఫుడ్, అధిక చక్కెర, నూనె పదార్థాలను తగ్గించాలాని అన్నారు. ఒత్తిడి నియంత్రణకు ధ్యానం, యోగా ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని రోజుకు సరిపడా నీరు తాగడం శరీరానికి చాలా అవసరం. ఇది డీహైడ్రేషన్‌ను నివారిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కాటారం అంగన్వాడీ సెంటర్‌లో సీమంతం

**కాటారం ఏప్రిల్ 6 (జనం సాక్షి):** కాటారం గ్రామపంచాయతీలోనీ అంగన్వాడి సెంటర్లో ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ లో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గ్రామ సర్పంచ్ పంతకాని సడవలి తోపాటు ఉప సర్పంచ్ కొండ గొర్ల బానయ్య పాల్గొన్నారు.అంగన్వాడి సెంటర్లో బాలింతలకు, తల్లులకు, పిల్లలకు ఇచ్చేటువంటి పౌష్టికాహారం, మరియు రక్తహీనత నుండి తల్లులు పిల్లలు ఏ విధంగా ఈ సమస్య నుండి ఎదుర్కోవాలి పరిపూర్ణమైన ఆరోగ్యం కొరకు ఏ విధమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మరియు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

